# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03  సంచిక : 126  శుక్రవారం 13-02-2026  పేజీలు : 4  వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## బీటెక్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..



తెలంగాణలో 2025-28 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి ఇంజినీరింగ్ ఫీజులపై ప్రభుత్వం బిగ్ రిలీఫ్ ఇచ్చింది. టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదించిన భారీ పెంపును కాదని.. ర్యాంకింగ్, మౌలిక వసతుల వంటి శాస్త్రీయ కొలమానాలతో ఫీజులను పునఃసమీక్షించింది. ఫలితంగా రాష్ట్రంలోని అత్యధిక కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగనుండగా.. కొన్నింటిలో మాత్రం ఫీజులు తగ్గనున్నాయి. త్వరలోనే దీనిపై అధికారిక జీవో విడుదల కానుంది. తెలంగాణలో బీటెక్ చదివే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నిజంగా ఇది తీపి కబురు. 2025-28 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల ఖరారు ప్రక్రియ తుది దశకు చేరుకుంది. గతంలో టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదించిన భారీ పెంపునకు బ్రేక్ వేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సర్కార్ శాస్త్రీయ పద్ధతిలో ఫీజులను పునఃసమీక్షించారు. దీనివల్ల రాష్ట్రంలోని అత్యధిక శాతం ఇంజినీరింగ్ కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగనున్నాయి, మరికొన్నింటిలో ఫీజులు తగ్గనున్నాయి. ఫీజుల నియంత్రణలో నూతన కొలమానాలు గత విద్యా సంవత్సరం (2024-25)తో పాత ఫీజుల గడువు ముగియడంతో..

2 లో

## ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయ్



తెలంగాణలో నైనీ బొగ్గు గనుల ఇష్యూ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరోక్షంగా స్పందించారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడిన ఆయన.. ఏది ఏమైనా తన వల్ల ప్రభుత్వానికి రూ30 వేల కోట్లు మిగిలాయన్నారు. తన ప్రతిష్ఠ దెబ్బతీయాలని చూసి వాళ్లే బొక్క బోర్లా పడ్డారని వ్యాఖ్యనించారు. నైనీ బొగ్గు గనుల కేటాయింపు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం గతంలో సింగరేణి సంస్థకు కేటాయించింది. ఈ గని నుంచి బొగ్గును వెలికితీసే బాధ్యతను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించే ప్రక్రియలో అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా.. తక్కువ ధరకు టెండర్ వేసిన వారిని కాదని నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రముఖ సంస్థకు కాంట్రాక్ట్ కట్టబెట్టారని దీనివల్ల సింగరేణికి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.

2 లో

## తెలంగాణకు నేనే రాజు... నేనే మంత్రి...



ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు నేనే రాజు నేనే మంత్రి అంటూ వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుందని తెలిపారు. ఇక కేసీఆర్‌పై తనకు కక్ష సాధింపు లేదని.. కేసీఆర్‌ను జైలుకు పంపించాలంటే రూల్స్ ప్రకారమే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. పదిన్నరేళ్లపాటు తానే తెలంగాణకు సీఎంను అని పేర్కొన్నారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ- కార్ రేసు కేసుల్లో కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ టూర్‌లో ఉన్న మీడియాతో చిట్ చాట్ మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. తనకు ఎవరూ పోటీ కాదని తేల్చి చెప్పారు. తెలంగాణకు పదిన్నర ఏళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి.. తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రి అని వెల్లడించారు. దేశంలో 2029లో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేసీఆర్ కుటుంబంపై స్పందించిన ముఖ్యమంత్రి.. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. చివరి దశకు చేరినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు ఆధారంగానే ఏ కేసులోనైనా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తమకు ఎలాంటి కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి.. ఒకవేళ కేసీఆర్‌ను జైలులో వేయాలని అనుకుంటే నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం.. బీఆర్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు చేసినట్లు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. కాళేశ్వరం అవినీతి కేసుతోపాటు.. ఫార్ములా ఈ-కార్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారణ చేసిన ఈడీ అధికారులు.. కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్, హరీశ్ రావు కోరినట్లుగా ప్రభుత్వం నడువదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం అక్రమాలు, ఫార్ములా ఈ-రేసుపై కేంద్ర ప్రభుత్వం చర్యలు ఎక్కడా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారించిన ఈడీ, కేటీఆర్‌ను ఎందుకు విచారించడం లేదో చెప్పాలన్నారు. త్వరలోనే అన్ని డాక్యుమెంట్లను సభలో పెడతానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం నుంచే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉందని తెలిపారు. పదేళ్ల పాటు కేసీఆర్‌ను ఆ విషయం గురించి అడగకుండా కిషన్ రెడ్డి తనను అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్, హరీష్ రావులు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వం నడవదని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. త్వరలోనే అన్ని పత్రాలను సభలో ప్రవేశపెడతానని స్పష్టం చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్న బకాయిలపై స్పందించిన ముఖ్యమంత్రి.. అవి కేసీఆర్ హయాం నుంచే ఉన్నాయని గుర్తు చేశారు. సింగరేణి బకాయిలను 10 ఏళ్లపాటు కేసీఆర్‌ను అడగకుండా.. ఇప్పుడు తనను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడుగుతున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరి ఫోన్లను ట్యాప్ చేయడం లేదని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి..

## పేదలకు కార్పొరేట్ వైద్యం..



సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఉగాది సందర్భంగా సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించేందుకు ప్రభుత్వం రెడీ అయింది. ఆలోగా అన్ని రకాల ట్రయల్స్ పూర్తి చేయాలని నిర్ణయించారు. మొత్తం 1000 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ టిమ్స్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. అత్యాధునిక కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందనుంది. తెలంగాణలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (టిమ్స్) ఆస్పత్రి ప్రారంభానికి ముహూర్తం సిద్ధం అయింది. హైదరాబాద్‌లో మొత్తం 4 టిమ్స్ ఆస్పత్రులు నిర్మిస్తుండగా.. ఇప్పుడు సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకుని.. ప్రారంభానికి రెడీ అయింది. ఈ ఏడాది ఉగాది పండగ సందర్భంగా మార్చి 19వ తేదీన సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. తెలుగు సంవత్సరాది రోజున సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించి.. దాన్ని ప్రజలకు అంకితం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే ఆ లోపు ఆస్పత్రిలో మిగిలి ఉన్న సివిల్ పనులతోపాటు.. ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేయాలని.. రోగులు వస్తే మెడికల్ ట్రీట్‌మెంట్ అందించేందుకు రెడీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి పనుల పురోగతితోపాటు.. అందులో డాక్టర్లు, సిబ్బంది నియామకంపై చర్చించారు. ఇక మంత్రి నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తుతోపాటు.. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి సహా పలువురు అధికారులు హాజరయ్యారు. ఔట్ పేషంట్ రూంలు (ఓపీ రూమ్‌లు), డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై అధికారులతో మంత్రి ఆరా తీశారు. ఇక 1000 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిలో.. మౌలిక సదుపాయాల కల్పన చివరి దశకు చేరుకుందని సంబంధిత అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు వెల్లడించారు. వీటన్నింటితోపాటు శస్త్రచికిత్సలు చేయడానికి.. సనత్ నగర్ టిమ్స్‌లో అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రోగాలను నిర్ధారించడం కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డిజిటల్ ఎక్స్ రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తైనట్లు అధికారులు వివరించారు. డయాగ్నస్టిక్స్ మెషీన్ల ఇన్‌స్టాలేషన్ జరుగుతోందని తెలిపారు.

2 లో

## మన్ననూర్- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్..

మన్ననూర్- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌ను రెండు తెలుగు రాష్ట్రాలు ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న సంగతి తెలిసిందే. శ్రీశైలం వెళ్లే భక్తులతో పాటు ఏపీకి త్వరగా చేరుకున్నేలా ఈ ప్రాజెక్టును చేపట్టారు. అయితే ముందు అనుకున్న అలైన్‌మెంట్‌లో మార్పులు చోటు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. శ్రీశైలం ఆలయానికి దగ్గరగా ఎలైన్‌మెంట్ రూపొందించాలని అప్రూవల్ కమిటీ సూచించింది. రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ.. శ్రీశైలం వెళ్లే భక్తులు త్వరగా ఆలయానికి చేరుకునేలా మన్ననూర్- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రాజెక్టులో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. మన్ననూరు చెక్‌పోస్టుకు ముందున్న బ్రాహ్మణపల్లి గ్రామం నుంచి తెలంగాణ సరిహద్దులోని ఈగల పెంట వరకు మెంఎత్తం 55 కి.మీ. మేర ప్రస్తుతమున్న మార్గంలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది.

2 లో

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ పల్లెలు..

జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీల జైత్రయాత్ర కొనసాగుతోంది. దేశానికే ఆదర్శం నిలుస్తున్న మన పల్లెలు.. గ్రామీణ పాలనలో బెస్ట్ అనిపించుకుంటున్నాయి. రికార్డు స్థాయిలో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంటున్నాయి. ఒక్క 2023 ఏడాదిలోనే మెంఎత్తం 9 విభాగాల్లో ఎనిమిది జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నాయి. ‘పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలు‘ అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. పంచాయతీలు ప్రగతిలో దూసుకెళుతూ.. రికార్డు స్థాయిలో అవార్డులు, రివార్డులు సాధిస్తున్నాయి. సమర్థవంతమైన గ్రామీణ పాలతో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలలో (DDUPSVP) మొత్తం తొమ్మిది విభాగాలకు గాను ఎనిమిది విభాగాల్లో అవార్డులు కైవసం చేసుకుని తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది.

2 లో

## కోహ్లీతో కలిసి చివరి మిషన్..

2027 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ గెలవడమే తన జీవిత లక్ష్యమని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి ఇంకా తనను వెంటాడుతుందని చెప్పిన రోహిత్, ట్రోఫీ కోసం ఏదైనా చేయడానికి సిద్ధమని వెల్లడించాడు. టీ20, టెస్టుల నుంచి రిటైర్ అయిన రోహిత్, కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌పై పూర్తి దృష్టి పెట్టారు. గత సిరీస్‌ల్లో అద్భుత ఫామ్‌తో ఇద్దరూ తమ సత్తా చాటారు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్‌కప్‌పై తన లక్ష్యాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించాడు. వచ్చే వరల్డ్‌కప్‌లో తప్పకుండా ఆడతానని మాత్రమే కాకుండా, ఆ ట్రోఫీని గెలవడమే తన ప్రధాన ఆశయమని ఆయన స్పష్టం చేశాడు. ఇటీవల జరిగిన ఐసీసీ కార్యక్రమంలో మాట్లాడిన రోహిత్, 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ ఓటమి తనను ఇంకా మానసికంగా ప్రభావితం చేస్తోందని చెప్పాడు.

3 లో

## నా డబ్బులు, కుక్కర్లు ఇచ్చేయండి..



మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడకముందే ఓ అభ్యర్థి తనకు తానే ఓడిపోతానని డిసైడ్ అయ్యాడు. దీంతో తన వార్డు పరిధిలో పంచిన డబ్బులు, గిఫ్ట్‌లుగా ఇచ్చిన కుక్కర్లను ఇవ్వాలని ఇంటింటికీ తిరిగి డిమాండ్ చేశాడు. ఈ ఘటనతో ఆ వార్డు ఓటర్లు షాక్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే తమ ఇళ్లల్లో నుంచి కుక్కర్లను తీసుకొచ్చి వీధిలో వేసి ఓటర్లు నిరసన వ్యక్తం చేశారు. ఎవరు ఇవ్వమన్నారు.. మళ్లీ ఎందుకు తిరిగి అడుగుతున్నారని ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నడూ లేని చిత్ర విచిత్రాలు కనిపించాయి. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు పార్టీలు, అభ్యర్థులు అన్ని రకాల అస్త్రాలను బయటికి తీశారు. డబ్బులు, మద్యం, మాంసం పంచడమే కాకుండా గిఫ్టులు, బంగారం, వెండి కాయిన్లు కూడా ఇచ్చి పెద్ద ఎత్తున ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. ఒక్కో చోట ఓటుకు రూ.30 వేల వరకు పంచినట్లు తెలుస్తోంది. అదే కాకుండా గెలిస్తే ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ.. కౌన్సిలర్ అభ్యర్థులు, కార్పొరేటర్ అభ్యర్థులు ఓటర్లపై హామీల జల్లు కురిపించారు. దీంతో ఈ ఎన్నికలు చాలా ఖరీదుగా మారాయాని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. అయితే తాజాగా జరిగిన సంఘటన అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జరిగిన ఓ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. అశ్వరావుపేట మున్సిపాలిటీలోని 10వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి..

2 లో

# బీటెక్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..



తెలంగాణలో 2025-28 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి ఇంజినీరింగ్ ఫీజులపై ప్రభుత్వం బిగ్ రిలీఫ్ ఇచ్చింది. టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదించిన భారీ పెంపును కాదని.. ర్యాంకింగ్, మౌలిక వసతుల వంటి శాస్త్రీయ కొలమానాలతో ఫీజులను పునఃసమీక్షించింది. ఫలితంగా రాష్ట్రంలోని అత్యధిక కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగనుండగా.. కొన్నింటిలో మాత్రం ఫీజులు తగ్గనున్నాయి. త్వరలోనే దీనిపై అధికారిక జీవో విడుదల కానుంది. తెలంగాణలో బీటెక్ చదివే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నిజంగా ఇది తీపి కబురు. 2025-28 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల ఖరారు ప్రక్రియ తుది దశకు చేరుకుంది. గతంలో టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదించిన భారీ పెంపునకు బ్రేక్ వేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సర్కార్ శాస్త్రీయ పద్ధతిలో ఫీజులను పునఃసమీక్షించారు. దీనివల్ల రాష్ట్రంలోని అత్యధిక శాతం ఇంజినీరింగ్ కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగనున్నాయి, మరికొన్నింటిలో ఫీజులు తగ్గనున్నాయి. ఫీజుల నియంత్రణలో నూతన కొలమానాలు గత విద్యా సంవత్సరం (2024-25)తో పాత ఫీజుల గడువు ముగియడంతో.. ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) నుంచి మూడేళ్ల పాటు కొత్త ఫీజులు అమలులోకి రావాల్సి ఉంటుంది. ముందుగా టీఏఎఫ్ఆర్‌సీ కొన్ని ప్రముఖ కాలేజీలకు 60-70 శాతం వరకు పెంపును ప్రతిపాదించింది. సీబీఐటీ వంటి కాలేజీల్లో ఫీజును రూ. 1.65 లక్షల నుంచి ఏకంగా రూ. 2.23 లక్షలకు పెంచాలని భావించారు. అయితే.. సామాన్యులకు భారం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం జోక్యం చేసుకుంది. కేవలం నిర్వహణ ఖర్చులనే కాకుండా.. ఎన్ఏఏసీ గ్రేడింగ్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, పరిశోధనలు, ప్లేస్‌మెంట్స్ వంటి ఇతర అంశాలను నూతన కొలమానాలుగా తీసుకొని వాటి ఆధారంగా ఫీజులను నిర్ణయించాలని కోర్టు ద్వారా స్పష్టం చేసింది. తాజా లెక్కల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 150కి పైగా ఇంజినీరింగ్ కాలేజీల్లో మెజారిటీ సంస్థలకు పాత ఫీజులే యథాతథంగా ఉండనున్నాయి. కేవలం 20 లోపు కాలేజీలకు మాత్రమే 10-15 శాతం మేర నామమాత్రపు పెంపు ఉండవచ్చునని తెలిసింది. మౌలిక సదుపాయాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించని సుమారు 10-15 కాలేజీలకు గతంలో ఉన్న ఫీజు కంటే తక్కువగా ఖరారు చేసినట్లు తెలిసింది. దీనివల్ల మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థికంగా పెద్ద ఊరట కలగనుంది. ఫీజుల ఖరారుకు సంబంధించిన పూర్తి నివేదికను టీఏఎఫ్ఆర్‌సీ ఇప్పటికే తెలంగాణ విద్యాశాఖకు సమర్పించింది. అక్కడి నుండి ఫైల్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలనకు వెళ్ళింది. ఆయన తుది సమీక్ష అనంతరం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోద ముద్ర వేయగానే అధికారికంగా జీవో విడుదల కానుంది. ఈ నిర్ణయం ద్వారా రాబోయే మూడేళ్ల పాటు చేరే విద్యార్థులకు ఫీజుల భయం లేకుండా చదువుకునే అవకాశం కలగనుంది.

# మన్ననూర్- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్..



మన్ననూర్- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌ను రెండు తెలుగు రాష్ట్రాలు ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న సంగతి తెలిసిందే. శ్రీశైలం వెళ్లే భక్తులతో పాటు ఏపీకి త్వరగా చేరుకున్నేలా ఈ ప్రాజెక్టును చేపట్టారు. అయితే ముందు అనుకున్న అలైన్‌మెంట్‌లో మార్పులు చోటు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. శ్రీశైలం ఆలయానికి దగ్గరగా ఎలైన్‌మెంట్ రూపొందించాలని అప్రూవల్ కమిటీ సూచించింది. రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ.. శ్రీశైలం వెళ్లే భక్తులు త్వరగా ఆలయానికి చేరుకునేలా మన్ననూర్- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రాజెక్టులో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. మన్ననూరు చెక్‌పోస్టుకు ముందున్న బ్రాహ్మణపల్లి గ్రామం నుంచి తెలంగాణ సరిహద్దులోని ఈగల పెంట వరకు మెత్తం 55 కి.మీ. మేర ప్రస్తుతమున్న మార్గంలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఈ మార్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో ఘాట్ రోడ్లు, మలుపులు అధికంగా ఉన్నాయి. కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నందున... ఈ మలుపుల్ని వీలైనంత తగ్గించడాలని..అందుకు అవసరమైన మార్పులు చేయాలని కేంద్ర ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ తెలంగాణకు నిర్దేశించింది. దాంతో పాటు శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయానికి సమీపం నుంచి ఈ రోడ్డు వెళ్లేలా చూడాలని ఆంధ్రప్రదేశ్‌ను కోరింది. కేంద్ర ఉపరితల రవాణాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు.. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీపీఆర్ కన్సల్టెంట్లు పలు ప్రత్యామ్నాయ ఎలైన్‌మెంట్‌లు, టోల్ ఆదాయ విశ్లేషణతో కూడిన నివేదికలను రెడీ చేసినట్లు తెలిసింది. ఈ నివేదికలపై త్వరలోనే అంతర్‌రాష్ట్ర సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్- శ్రీశైలం- నంద్యాల జాతీయ రహదారి (చీఎ-765) భాగమైన ఈ మార్గం నల్లమల అటవీ మార్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వు నుంచి వెళ్తుంది. దీంతో రాత్రి వేళ ప్రయాణానికి అనుమతి లేదు. రాత్రి 8 దాటితే మన్ననూరు వద్ద చెక్ పోస్టు క్లోజ్ చేస్తారు. పగటి సమయంలోనూ వాహనాల వేగం పరిమితి సహా పలు నిబంధనలు అమల్లో ఉన్నాయి. ప్రస్తుత ఈ హైవేలో ట్రాఫిక్ అంతరాయాలు, యాక్సిడెంట్‌లు జరుగుతున్న నేపథ్యంలో టైగర్ రిజర్వు ప్రాంతంలో గ్రౌండ్ లెవల్ రోడ్డుకు బదులుగా పూర్తిస్థాయిలో ఆకాశమార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం నుంతి ప్రతిపాదన వచ్చింది. ప్రస్తుత హైవేపై ఉన్న వాహనాల ట్రాఫిక్ లెక్కల ప్రకారం... ఈ ప్రాజెక్టు ఆర్థికంగా సాధ్యపడదని కేంద్రం ముందుగా భావించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకొచ్చి ఈ ప్రాజెక్టు మెత్తం వ్యయంలో 33 శాతం భరిస్తామని.. సీనరేజ్, స్టేట్ జీఎస్టీని మినహాయిస్తామని ఇప్పటికే లిఖితపూర్వకంగా హామీ సైతం ఇచ్చారు. కేంద్ర ఉపరితల రవాణాశాఖలోని ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ కొద్ది రోజుల క్రితం సమావేశమైంది. ప్రాజెక్టు ఆపరేషనల్ సామర్థ్యం మెరుగుపడేలా ప్రస్తుత ఎలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని సర్కార్ సూచించింది. ఎలివేటెడ్ కారిడార్ పొడవు తగ్గించేలా.. భక్తుల రాకపోకలకు కూడా అనుకూలంగా ఉండే విధంగా మార్గాన్ని రూపొందించాలని చెప్పింది. కారిడార్ ఎలైన్‌మెంట్‌ను శ్రీశైలం ఆలయానికి సమీపంగా రూపొందించాలని సూచనలు చేసింది.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ పల్లెలు..



జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీల జైత్రయాత్ర కొనసాగుతోంది. దేశానికే ఆదర్శం నిలుస్తున్న మన పల్లెలు.. గ్రామీణ పాలనలో బెస్ట్ అనిపించుకుంటున్నాయి. రికార్డు స్థాయిలో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంటున్నాయి. ఒక్క 2023 ఏడాదిలోనే మెౕత్తం 9 విభాగాల్లో ఎనిమిది జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నాయి. 'పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలు' అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. పంచాయతీలు ప్రగతిలో దూసుకెళుతూ.. రికార్డు స్థాయిలో అవార్డులు, రివార్డులు సాధిస్తున్నాయి. సమర్థవంతమైన గ్రామీణ పాలతో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలలో (ణణఖూాఌ) మొత్తం తొమ్మిది విభాగాలకు గాను ఎనిమిది విభాగాల్లో అవార్డులు కైవసం చేసుకుని తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ వివరాల ప్రకారం.. తెలంగాణలోని నాలుగు గ్రామాలు ప్రథమ స్థానంలో నిలిచి ఒక్కొక్కటి రూ. 1 కోటి నగదు బహుమతిని గెలుచుకున్నాయి. కొత్తగూడెం జిల్లాలోని గౌతంపూర్ ఆరోగ్యకరమైన పంచాయతీ, జనగాం జిల్లా నెల్లుట్ల జల సమృద్ధి గల పంచాయతీగా, మహబూబ్‌నగర్ జిల్లా కొంగటపల్లి సామాజిక భద్రత గల పంచాయతీగా, సూర్యాపేట జిల్లా ఐపూర్ మహిళా స్నేహపూర్వక పంచాయతీగా ప్రథమ స్థానంలో నిలిచి ఒక్కో గ్రామ పంచాయతీ రూ. కోటి చొప్పున రివార్డును పొందాయి. మరో రెండు పంచాయతీలు ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 75 లక్షల చొప్పున గెలుచుకున్నాయి. పేదరిక నిర్మూలన విభాగంలో గద్వాల జిల్లా మందోడ్డి, వికారాబాద్ జిల్లాలోని చీమల్దారి గ్రామం సుపరిపాలన విభాగంలో గుర్తింపు పొందాయి. అలాగే పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్ క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో, సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో తృతీయ స్థానాలు సాధించి రూ. 50 లక్షల చొప్పున నగదు బహుమతిని అందుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బ్లాక్ పంచాయతీ, అలాగే ములుగు జిల్లా పంచాయతీ జాతీయ స్థాయిలో రెండో స్థానాన్ని దక్కించుకున్నాయి. ఆదిలాబాద్‌లోని మఖరా, రంగారెడ్డిలోని కన్హా గ్రామాలు ప్రత్యేక విభాగాల్లో అవార్డులు సాధించాయి. కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రాజ్యసభలో వెల్లడించిన వివరాల ప్రకారం.. స్థానిక సంస్థల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు ఈ పురస్కారాలను అందజేస్తున్నారు. 2023తో పోలిస్తే తరువాతి ఏళ్లలో అవార్డుల సంఖ్య తగ్గినప్పటికీ.. తెలంగాణ తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. 2024లోలో పెద్దపల్లి జిల్లా చిల్లపల్లి గ్రామం మహిళా స్నేహపూర్వక విభాగంలో రెండో స్థానం సాధించింది. 2025లో రంగారెడ్డి జిల్లా మాల్ గ్రామం 'ఆత్మనిర్భర్ పంచాయతీ' ప్రత్యేక విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇలా తెలంగాణ పల్లెలు అభివృద్ధి పథకంలో దూసుకెళ్తూ.. అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంటున్నాయి.

# ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయ్



తెలంగాణలో నైనీ బొగ్గు గనుల ఇష్యూ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరోక్షంగా స్పందించారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడిన ఆయన.. ఏది ఏమైనా తన వల్ల ప్రభుత్వానికి రూ30 వేల కోట్లు మిగిలాయన్నారు. తన ప్రతిష్ఠ దెబ్బతీయాలని చూసి వాళ్లే బొక్క బోర్లా పడ్డారని వ్యాఖ్యనించారు. నైనీ బొగ్గు గనుల కేటాయింపు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం గతంలో సింగరేణి సంస్థకు కేటాయించింది. ఈ గని నుంచి బొగ్గును వెలికితీసే బాధ్యతను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించే ప్రక్రియలో అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా.. తక్కువ ధరకు టెండర్ వేసిన వారిని కాదని నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రముఖ సంస్థకు కాంట్రాక్ట్ కట్టబెట్టారని దీనివల్ల సింగరేణికి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి, ఓ మీడియా ఛానెల్ యజమాని అల్లుడు, మంత్రి కోమటిరెడ్డి పేర్లు ప్రధానంగా తెరపైకి వచ్చాయి. మంత్రులు వారి వ్యాపార భాగస్వాములకు లబ్ధి చేకూర్చేందుకు టెండర్ నిబంధనలను మార్చారని, సైటి విజిటింగ్ సర్టిఫికేట్ విషయంలోని అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఘాటుగా ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతోనే ఈ ప్రక్రియ జరిగిందని వారి వాదన. ఆ తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. తాను ఏ తప్పు చేయలేదని కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కౌంటర్ ఇచ్చారు. ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నైనీ బ్లాక్ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా.. ఈ ఇష్యూపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన వల్ల ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయని అన్నారు. ఈ కుంభకోణంపై ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధి కోమటిరెడ్డిని ప్రశ్నించగా.. ఆయన ఈ మేరకు బదులిచ్చారు. నైనీ బ్లాక్ టెండర్లు, నాపై వచ్చిన ఆరోపణల వెనుక పెద్ద స్టోరీ ఉంది. ఓ ఛానెల్ ఓ రకంగా రాస్తే.. ఆ తర్వాతి రోజు మరో ఛానెల్, టీవీ, పేపర్ మరో రకంగా రాశాయి. ప్రజలకు కూడా అర్థమైంది. వెంకట్ రెడ్డి గారు అలాంటి వారు కాదని. వెంకట్ రెడ్డి గారి కారణంగా గవర్నమెంట్‌కు రూ.20-30 వేల కోట్లు మిగిలాయనే విషయం ప్రజలకు అర్థమైంది. నిజంగానే నేను చేసిన పనితోని ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలినయ్. నన్ను బ్లెయిమ్ చేయాలనుకంటే అయ్యే పని కాదు.' అని వెంకట్ రెడ్డి వ్యాఖ్యనించారు. ఈ వీడియోను ట్విట్టర్ ఎక్స్‌లో షేర్ చేసిన బీఆర్ఎస్.. అవినీతికి అడ్డా కాంగ్రెస్ అని ఫైర్ అయింది. సింగరేణిలో 30 వేల కోట్ల స్కామ్ జరిగింది నిజమని ఆరోపించింది. జరిగిన స్కాంను తానే అడ్డుకున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారని దీన్నిబట్టే కాంగ్రెస్ బీజేపీ ఒక్కటిని తేలిపోయిందన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్, కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరివాలని.. దోషులను శిక్షించాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది.

# పేదలకు కార్పొరేట్ వైద్యం..



సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఉగాది సందర్భంగా సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించేందుకు ప్రభుత్వం రెడీ అయింది. ఆలోగా అన్ని రకాల ట్రయల్స్ పూర్తి చేయాలని నిర్ణయించారు. మొత్తం 1000 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ టిమ్స్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. అత్యాధునిక కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందనుంది. తెలంగాణలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (టిమ్స్) ఆస్పత్రి ప్రారంభానికి ముహూర్తం సిద్ధం అయింది. హైదరాబాద్‌లో మొత్తం 4 టిమ్స్ ఆస్పత్రులు నిర్మిస్తుండగా.. ఇప్పుడు సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకుని.. ప్రారంభానికి రెడీ అయింది. ఈ ఏడాది ఉగాది పండగ సందర్భంగా మార్చి 19వ తేదీన సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. తెలుగు సంవత్సరాది రోజున సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించి.. దాన్ని ప్రజలకు అంకితం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే ఆ లోపు ఆస్పత్రిలో మిగిలి ఉన్న సివిల్ పనులతోపాటు.. ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేయాలని.. రోగులు వస్తే మెడికల్ ట్రీట్‌మెంట్ అందించేందుకు రెడీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి పనుల పురోగతితోపాటు.. అందులో డాక్టర్లు, సిబ్బంది నియామకంపై చర్చించారు. ఇక మంత్రి నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తుతోపాటు.. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి సహా పలువురు అధికారులు హాజరయ్యారు. ఔట్ పేషంట్ రూంలు (ఓపీ రూమ్‌లు), డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై అధికారులతో మంత్రి ఆరా తీశారు. ఇక 1000 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిలో.. మౌలిక సదుపాయాల కల్పన చివరి దశకు చేరుకుందని సంబంధిత అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు వెల్లడించారు. వీటన్నింటితోపాటు శస్త్రచికిత్సలు చేయడానికి.. సనత్ నగర్ టిమ్స్‌లో అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రోగాలను నిర్ధారించడం కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డిజిటల్ ఎక్స్ రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తైనట్లు అధికారులు వివరించారు. డయాగ్నస్టిక్స్ మెషీన్ల ఇన్‌స్టాలేషన్ జరుగుతోందని తెలిపారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభం నాటికి టెక్నీషియన్లు, సిబ్బందికి ట్రైనింగ్ పూర్తి చేయాలని పేర్కొన్నారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు.

# నా డబ్బులు, కుక్కర్లు ఇచ్చేయండి..



మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడకముందే ఓ అభ్యర్థి తనకు తానే ఓడిపోతానని డిసైడ్ అయ్యాడు. దీంతో తన వార్డు పరిధిలో పంచిన డబ్బులు, గిఫ్ట్‌లుగా ఇచ్చిన కుక్కర్లను ఇవ్వాలని ఇంటింటికీ తిరిగి డిమాండ్ చేశాడు. ఈ ఘటనతో ఆ వార్డు ఓటర్లు షాక్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే తమ ఇళ్లల్లో నుంచి కుక్కర్లను తీసుకొచ్చి వీధిలో వేసి ఓటర్లు నిరసన వ్యక్తం చేశారు. ఎవరు ఇవ్వమన్నారు.. మళ్లీ ఎందుకు తిరిగి అడుగుతున్నారని ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నడూ లేని చిత్ర విచిత్రాలు కనిపించాయి. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు పార్టీలు, అభ్యర్థులు అన్ని రకాల అస్త్రాలను బయటికి తీశారు. డబ్బులు, మద్యం, మాంసం పంచడమే కాకుండా గిఫ్ట్‌లు, బంగారం, వెండి కాయిన్లు కూడా ఇచ్చి పెద్ద ఎత్తున ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. ఒక్కో చోట ఓటుకు రూ.30 వేల వరకు పంచినట్లు తెలుస్తోంది. అదే కాకుండా గెలిస్తే ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ.. కౌన్సిలర్ అభ్యర్థులు, కార్పొరేటర్ అభ్యర్థులు ఓటర్లపై హామీల జల్లు కురిపించారు. దీంతో ఈ ఎన్నికలు చాలా ఖరీదుగా మారాయాని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. అయితే తాజాగా జరిగిన సంఘటన అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జరిగిన ఓ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. అశ్వరావుపేట మున్సిపాలిటీలోని 10వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి.. ఎన్నికలకు ముందు డబ్బులు, బహుమతులు అందించాడు. ఓటర్లకు గిఫ్ట్‌ల కింద కుక్కర్లు ఇంటింటికీ పంచాడు. అయితే ఓటింగ్ పూర్తి అయిన తర్వాత ఓడిపోతాననే భయం పట్టుకుంది. దీంతో తాను పంచిన డబ్బులు, కుక్కర్లు ఎలాగైనా వెనక్కి తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. కనీసం వాటిని తిరిగి తెచ్చుకుంటే.. పెట్టిన ఖర్చులో కొంతైనా వెనక్కి వస్తుందని భావించాడు. ఈ క్రమంలోనే తన వార్డు పరిధిలో ఉన్న ఒక్కో ఇంటికి వెళ్లి.. తాను ఇచ్చిన వస్తువులు, డబ్బులు ఇవ్వాలంటూ గొడవకు దిగాడు. దీంతో ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము ఓటు వేయలేదని ఎలా చెప్తున్నావంటూ అతడిపైకి ఎదురుదాడికి దిగారు. అయినా ఇంకా కౌంటింగ్ పూర్తి కాకుండా.. ఫలితాలు వెలువడకుండా ఓడిపోతానని ముందే ఎలా ఊహించుకుంటావంటూ రివర్స్ అయ్యారు. అయినప్పటికీ ఆ అభ్యర్థి.. తన డబ్బులు, కుక్కర్లు ఇచ్చేయాలని పట్టుబట్టారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఓటర్లు.. తమకు ఇచ్చిన కుక్కర్లను తీసుకుని.. రోడ్డుపై పడేసి ధర్నాకు దిగారు. పోలింగ్‌కు ముందు రోజు ఒక్కో ఓటుకు రూ.2500 తోపాటు ఇంటికో కుక్కర్ ఇచ్చారని.. కానీ ఓడిపోతానంటూ ఫలితాల కంటే ముందే.. డబ్బులు, గిఫ్టులు ఇవ్వాలని అడగడం ఏంటని తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్న వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేపుతోంది.



# రూథర్‌ఫోర్డ్ మాన్‌స్టర్ బ్యాటింగ్..



ఐసీసీ టీ -20 వరల్డ్‌కప్‌లో వెస్టిండీస్ జట్టు బ్యాక్ టు బ్యాక్ విక్టరీలు సాధించింది. స్కాట్లాండ్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో 35 పరుగుల తేడాతో గెలిచిన విండీస్, ఇంగ్లండ్‌పై 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముంబయి వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రూథర్‌ఫోర్డ్ 42 బంతుల్లో ఏడు సిక్సర్లతో 76 పరుగులు నమోదు చేశాడు. విండీస్ 196/6 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ కేవలం 166 పరుగులకు ఆలౌట్ అయింది. టీ20 ఫార్మాట్ అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది డేంజరస్ కరీబియన్స్. భారత్ వేదికగా 2016లో జరిగిన టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచిన వెస్టిండీస్ జట్టు ఈ ఏడాది కూడా అదే రేంజ్‌లో దూసుకుపోతోంది. భారత్, శ్రీలంక వేదికలుగా జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్ 2026లో వెస్టిండీస్ బ్యాక్ టు బ్యాక్ విక్టరీలతో దుమ్మురేపింది. ముఖ్యంగా ఇంగ్లండ్‌పై విండీస్ బ్యాటర్లు ఆడిన తీరుకు క్రికెట్ ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ముంబయి వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి వచ్చిన వెస్టిండీస్ జట్టు ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయింది. బ్రాండన్ కింగ్‌తో పాటు కెప్టెన్ షై హోప్ వెంటవెంటనే వికెట్లు కోల్పోయారు. దాంతో విండీస్ 8 పరుగులకే రెండు వికెట్లు చేజార్చుకుంది. షిమ్రోన్ హెట్మెయర్ 23, రోస్టన్ ఛేజ్ 34 పరుగులతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టగా ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రూథర్‌ఫోర్డ్ ఇంగ్లిష్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆఖర్లో జేసన్ హోల్డర్ సిక్సర్ల మోత మోగించాడు. రూథర్‌ఫోర్డ్ 42 బంతుల్లో రెండు ఫోర్లు, 7 సిక్సర్లతో 76 పరుగులతో నాటౌట్‌గా నిలవగా.. జేసన్ హోల్డర్ 17 బంతుల్లో ఒక ఫోర్, నాలుగు సిక్సర్లతో 33 పరుగులు బాదాడు. దాంతో విండీస్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభమే ఇచ్చారు. అయితే మిడిలార్డర్ దారుణంగా విఫలమవ్వడంతో ఓటమి తప్పలేదు. నేపాల్‌పై కేవలం 4 పరుగుల తేడాతో గెలిచిన ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో ఓటమిని చవిచూసింది. ఫిల్ సాల్ట్ 30, బట్లర్ 21, బేతెల్ 33 పరుగులు చేశారు. సామ్ కరన్ 43 పరుగులతో పోరాడినప్పటికీ మిగతా బ్యాటర్లు సహకరించకపోవడంతో ఇంగ్లండ్ 19 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌట్ అయింది. గ్రూప్ సీలో వెస్టిండీస్ ఆడిన రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి 4 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో నిలవగా.. ఇంగ్లండ్ రెండింటిలో ఒకటి ఓడిపోయి మూడో స్థానంలో ఉంది. స్కాట్లాండ్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. నేపాల్ నాలుగు, ఇటలీ ఐదో స్థానంలో ఉన్నాయి.



# కోహ్లీతో కలిసి చివరి మిషన్..



2027 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ గెలవడమే తన జీవిత లక్ష్యమని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి ఇంకా తనను వెంటాడుతుందని చెప్పిన రోహిత్, ట్రోఫీ కోసం ఏదైనా చేయడానికి సిద్ధమని వెల్లడించాడు. టీ20, టెస్ట్‌ల నుంచి రిటైర్ అయిన రోహిత్, కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌పై పూర్తి దృష్టి పెట్టారు. గత సిరీస్‌ల్లో అద్భుత ఫామ్‌తో ఇద్దరూ తమ సత్తా చాటారు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్‌కప్‌పై తన లక్ష్యాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించాడు. వచ్చే వరల్డ్‌కప్‌లో తప్పకుండా ఆడతానని మాత్రమే కాకుండా, ఆ ట్రోఫీని గెలవడమే తన ప్రధాన ఆశయమని ఆయన స్పష్టం చేశాడు. ఇటీవల జరిగిన ఐసీసీ కార్యక్రమంలో మాట్లాడిన రోహిత్, 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ ఓటమి తనను ఇంకా మానసికంగా ప్రభావితం చేస్తోందని చెప్పాడు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో భారత్ ఓడిపోవడం తన జీవితంలో అతిపెద్ద నిరాశగా మిగిలిపోయిందని పేర్కొన్నాడు. “దేశం కోసం వరల్డ్‌కప్ గెలవడమే నా కల. చిన్నప్పటి నుంచి వన్డే వరల్డ్‌కప్‌ను చూస్తూ పెరిగాను. అప్పట్లో టీ20లు, ఐపీఎల్ లేవు. నాలుగేళ్లకోసారి జరిగే ఈ టోర్నీనే క్రికెట్‌లో అత్యున్నత స్థాయి. ఆ ట్రోఫీ కోసం నాకు చాలా ఆత్రుత ఉంది. దాన్ని గెలవడానికి నా శక్తిమేరకు అన్నీ చేస్తా” అని రోహిత్ భావోద్వేగంగా చెప్పాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పూర్తిగా వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. 2027 వరల్డ్‌కప్ దృష్టిలో పెట్టుకుని తమ ఫిట్‌నెస్, ఆటతీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వీళ్లిద్దరూ 2024 తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దాదాపు ఏడు నెలల విరామం తీసుకున్నారు. ఆ తర్వాత అక్టోబర్‌లో తిరిగి జట్టులోకి వచ్చి అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరిగిన మూడు సిరీస్‌ల్లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 616 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ కూడా తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 409 పరుగులు సాధించి మంచి ఫామ్‌లో ఉన్నట్లు నిరూపించాడు. తమ నిబద్ధతను చాటేందుకు రోహిత్, కోహ్లీ దేశవాళీ క్రికెట్‌లో కూడా పాల్గొన్నారు. విజయ్ హజారే ట్రోఫీలో ఆడి, తొలి మ్యాచ్‌ల్లోనే శతకాలు బాదారు. ఇది జట్టు ఎంపికలో కొనసాగేందుకు మాత్రమే కాదు, తమ ఫిట్‌నెస్‌ను నిలబెట్టుకోవడానికీ ఉపయోగపడింది. సీనియర్ ఆటగాళ్లు దేశవాళీ మ్యాచ్‌లకు కూడా ప్రాధాన్యం ఇవ్వడం యువ ఆటగాళ్లకు మంచి సందేశంగా మారిందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. వచ్చే నెలల్లో రోహిత్, కోహ్లీ ఐపీఎల్ 2026లో పాల్గొననున్నారు. ఆ తర్వాత జూలైలో ఇంగ్లండ్ టూర్‌లో భారత జట్టుతో తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించనున్నారు. ఈ టూర్ కూడా 2027 వరల్డ్‌కప్‌కు సన్నాహకంగా కీలకంగా మారనుంది. రోహిత్ తాజా వ్యాఖ్యలతో భారత అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి. 2011 తర్వాత వన్డే వరల్డ్‌కప్ గెలవని భారత్, 2027లో మళ్లీ ట్రోఫీ సాధిస్తుందనే నమ్మకం పెరిగింది.

# నేడు భారత్ - నమీబియా మ్యాచ్..



ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్ ఉ నమీబియా మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. బుమ్రా ఆరోగ్య సమస్యలతో విశ్రాంతి తీసుకునే అవకాశం ఉండగా, అభిషేక్ స్థానంలో సంజూ శాంసన్ ఆడే అవకాశం ఉంది. ఇటీవల ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్ యాదవ్‌పై భారీ ఆశలు ఉన్నాయి. గ్రూప్ - ఏలో భారత్ విజయం కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. టీ20 వరల్డ్‌కప్ 2026లో భాగంగా భారత్- నమీబియా మధ్య గ్రూప్-ఏ మ్యాచ్ ఇవాళ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో తన స్థానం మరింత బలపర్చుకోవాలని టీమిండియా లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే తొలి మ్యాచ్‌లో అమెరికాపై విజయం సాధించిన భారత్ మంచి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. అయితే జస్ప్రీత్ బుమ్రా, అబిషేక్ శర్మ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడటం జట్టు నిర్వహణకు ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల కడుపు ఇన్‌ఫెక్షన్‌తో ఆస్పత్రిలో చేరిన అబిషేక్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అభిషేక్ శర్మ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా ఆడించేందుకు టీం మేనేజ్‌మెంట్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు, నెట్స్‌లో పూర్తి స్థాయిలో బౌలింగ్ చేసిన బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలనే ఆలోచనలో కూడా జట్టు ఉంది. ఫిబ్రవరి 15న పాకిస్తాన్‌తో జరిగే కీలక మ్యాచ్‌ను దృష్టిలో పెట్టుకుని అతడిని ఫిట్‌గా ఉంచాలనే ప్రణాళికలో టీమిండియా ఉంది. అమెరికాపై మ్యాచ్‌లో 84 పరుగులతో జట్టును గెలిపించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ మ్యాచ్‌లోనూ కీలక పాత్ర పోషించనున్నారు. అతడి నాయకత్వంలో బ్యాటింగ్ లైనప్ పెద్దగా మార్పులు లేకుండా కొనసాగించాలనే ఆలోచనలో జట్టు ఉంది. ఇక నమీబియా జట్టు కూడా ఈ మ్యాచ్‌ను సవాల్‌గా తీసుకుంటోంది. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెర్నార్డ్ స్కోల్ట్జ్ అద్భుతంగా బౌలింగ్ చేయగా, కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ కూడా కీలక పాత్ర పోషించాడు. భారత్‌పై పోటీ ఇవ్వాలంటే నమీబియా బ్యాట్స్‌మెన్ భారీ స్కోరు చేయాల్సిన అవసరం ఉంది. అరుణ్ జైట్లీ స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. చిన్న బౌండరీల కారణంగా భారీ స్కోర్లు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే మ్యాచ్ రెండో భాగంలో పిచ్ నెమ్మదిగా మారి స్పిన్నర్లకు కొంత సహకారం అందించవచ్చు. గ్రూప్-ఏలో ప్రస్తుతం పాకిస్తాన్ అగ్రస్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ పాయింట్ల పట్టికలో మరింత ముందంజ వేయనుంది. ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనుండగా, జియో హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.

**భారత జట్టు అంచనా**

సంజూ శాంసన్ , ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా/సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్.

**నమీబియా జట్టు అంచనా**

లౌరెన్ స్టీంకాంప్, జాన్ ఫ్రైలింక్, జాన్ నికోల్ లోఫ్టీ-ఈటన్, గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేజే స్మిట్, జేన్ గ్రీన్ (వికెట్ కీపర్), డైలన్ లైచర్, రుబెన్ ట్రంపెల్‌మన్, విల్లెం మైబర్గ్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, మ్యాక్స్ హేయింగో.


# వరల్డ్‌కప్ బాయ్‌కాట్‌పై బంగ్లాదేశ్ యూటర్న్..



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026 బాయ్‌కాట్ విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి యూటర్న్ తీసుకుంది. ముందుగా క్రికెట్ బోర్డు, ప్లేయర్లే నిర్ణయం తీసుకున్నారని చెప్పిన క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, ఇప్పుడు మాట మార్చారు. భద్రతా కారణాలతో ప్రభుత్వమే ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. ప్లేయర్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా నిలిచారని తెలిపారు. ఈ వివాదం బంగ్లాదేశ్ క్రికెట్‌లో కొత్త ఉద్రిక్తతలకు దారి తీసింది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి యూటర్న్ తీసుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముందుగా ఈ బాయ్‌కాట్ నిర్ణయం క్రికెట్ బోర్డు, ప్లేయర్లదే అని చెప్పిన క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, ఇప్పుడు మాట మార్చారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన నజ్రుల్, టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌లో ఆడకూడదనే నిర్ణయం బీసీబీ, ప్లేయర్లు తీసుకున్నారని తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రావడంతో మళ్లీ స్పష్టత ఇచ్చారు. “ఈ నిర్ణయం పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంది. నేను ముందు సరిగా వివరించలేకపోయాను” అని ఆయన స్పష్టం చేశారు. జనవరి ప్రారంభంలోనే భద్రతా కారణాల దృష్ట్యా టీమ్‌ను భారత్‌కు పంపకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని నజ్రుల్ తెలిపారు. ఈ విషయాన్ని గతంలో కూడా పలుమార్లు చెప్పానని అన్నారు. ముందుగా చేసిన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వం బాధ్యతను క్రికెట్ బోర్డుపైకి నెట్టేస్తుందా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తాజా వివరణలో నజ్రుల్ మాట్లాడుతూ “ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీబీ, ప్లేయర్లు ఎలాంటి వ్యతిరేకత లేకుండా అంగీకరించారు. ఆర్థిక నష్టాలు, మ్యాచ్‌ల మిస్సింగ్, శిక్షల ప్రమాదం ఉన్నా వారు దేశ ప్రయోజనాల కోసం నిలబడ్డారు” అని ప్రశంసించారు. బంగ్లాదేశ్‌తో మొదలైన టీ20 వరల్డ్‌కప్ వివాదం చాలా దూరమే వెళ్లింది. బంగ్లాదేశ్‌కు సపోర్ట్‌ను ఇస్తూ పాకిస్తాన్ భారత్‌తో జరిగే మ్యాచ్‌ని బాయ్‌కాట్ చేస్తామంటూ చెప్పుకొచ్చింది. తొలుత ఆ దేశ ప్రధాని కూడా దీనికి అంగీకరించాడు. అయితే ఆ తర్వాత ఐసీసీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, శ్రీలంక క్రికెట్ బోర్డు కూడా పాక్‌కు లేఖలు రాయడంతో పరిస్థితి తారుమారయింది. చివరికి తలొగ్గిన పాక్ ఫిబ్రవరి 15న భారత్‌తో కీలక మ్యాచ్‌లో తలపడనుంది. ఐసీసీ - పాకిస్తాన్ క్రికెట్ బోర్డు - బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మధ్య జరిగిన సమావేశంలో కొన్ని కీలక డిమాండ్లు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా భారత్ - పాక్ ద్వైపాక్షికి సిరీస్‌లు.. భారత్ - పాక్ - బంగ్లాదేశ్ మధ్య ట్రై సిరీస్‌లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ నిర్ణయాలన్నీ బోర్డుల మీదే ఆధారపడి ఉంటుందని, బీసీసీఐ ఒప్పుకుంటేనే జరగుతాయని ఐసీసీ తేల్చి చెప్పింది.




# శ్రీవిష్ణుకి రాజమౌళి సపోర్ట్..



శ్రీవిష్ణు హీరోగా శ్రీహుసేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'మృత్యుంజయ్'. తాజాగా ఈ మూవీ టీజర్‌ను దర్శకుడు రాజమౌళి విడుదల చేశారు. టీజర్ చాలా బాగుందని, హీరో సత్యాన్ని వెంబడిస్తున్నట్లుగా ఉందంటూ రాజమౌళి ప్రశంసించారు. 'సామజవరగమన' తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కలిసి నటిస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్.. ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల కానుంది. శ్రీవిష్ణు హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ ' మృత్యుంజయ్ '. ఇందులో రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటించింది. 'సామజవరగమన' తర్వాత వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఇది. శ్రీహుసేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయింది. ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల కాబోతోంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. 'మృత్యుంజయ్' టీజర్ ను ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. చిత్ర యూనిట్ కి తన బెస్ట్ విషెస్ అందజేశారు. "మృత్యుంజయ్ టీజర్ ని రూపొందించిన విధానం చాలా నచ్చింది.. అతను సత్యాన్ని వెంబడిస్తున్నట్లు అనిపిస్తుంది. విష్ణు, హుస్సేన్, సన్నీలకు శుభాకాంక్షలు. ఫిబ్రవరి 27 కోసం ఎదురు చూస్తున్నాను" అని రాజమౌళి ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'మృత్యుంజయ్' టీజర్ చూస్తుంటే, ఇదొక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ అని తెలుస్తోంది. ఇందులో శ్రీవిష్ణు రెండు కోణాల్లో సాగే పాత్రలో కనిపిస్తారని అర్థమవుతోంది. రెబా మోనికా జాన్ పోలీసు ఆఫీసర్‌గా కనిపించారు. కాలభైరవ బ్యాగ్రౌండ్ స్కోర్ బాగుంది. విజువల్స్ కూడా బాగున్నాయి.

# 'నా ఫ్యామిలీ గురించి తప్పుగా మాట్లాడితే నేను ఊరుకోను'



మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల ప్రధాన పాత్రలో నటించిన 'సతీ లీలావతి' మూవీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో లావణ్య తన ప్రెగ్నెన్సీ సమయంలో షూటింగ్ చేసిన అనుభవాలను పంచుకున్నారు. తాను గర్భవతిగా ఉన్నప్పుడే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేశానని, ఆ సమయంలో యూనిట్ అంతా తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని తెలిపారు. వరుణ్ తేజ్‌తో కలిసి నటించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మంచి కథ కోసం ఎదురుచూస్తున్నానని ఆమె పేర్కొన్నారు. లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ' సతీ లీలావతి '. తాతినేని సత్య ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్లపై నాగ మోహన్ నిర్మించారు. తాజాగా విడుదల తేదీ ఖరారు చేశారు. మార్చి 6న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ క్రమంలో బుధవారం రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌కు సంబంధించిన ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ.. తన కుటుంబం గురించి ఏదైనా తప్పుగా మాట్లాడితే తాను ఊరుకోనని అన్నారు. "సతీ లీలావతి' సినిమా షూటింగ్ స్టార్ట్ చేసినప్పుడు నేను ప్రెగ్నెన్సీతో ఉన్నాను. కేవలం మూడు నెలల్లోనే షూటింగ్ పూర్తి చేశాను. దర్శక, నిర్మాతల సపోర్ట్ వల్లే నేను షూట్ చేయగలిగాను. సప్తగిరితో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో అందరూ గొప్ప ఆర్టిస్టులు నటించారు. దేవ్ మోహన్ నటన అందరినీ ఆకట్టుకుంటుంది. ఇది పూర్తిగా ఎంటర్టైనింగ్ మూవీ. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని లావణ్య త్రిపాఠి అన్నారు. "ఫస్ట్ డే షూటింగ్ లో ఒక యాక్షన్ సీన్ ప్లాన్ చేశారు. నాకు భయమేసింది. డైరెక్టర్ దగ్గరకు వెళ్లి నేను ప్రెగ్నెంట్ అని చెప్పా. ఆయన షాక్ అయ్యారు. అప్పటివరకూ ఎవరికీ ఈ విషయం తెలియదు. ఆ తర్వాత కూడా ఎవరికీ చెప్పలేదు. నన్ను చాలా జాగ్రత్తగా చూసుకున్నారు. ప్రెగ్నెన్సీతోనే సినిమా మొత్తం పూర్తి చేశా" అని లావణ్య చెప్పారు. భార్యాభర్తలు ఎప్పుడూ ఒకరికొకరు సపోర్ట్ చేసుకుంటూ ఉండాలి. భార్యాభర్తలిద్దరూ స్నేహితులుగా ఉంటే జీవితం ఆనందంగా సాగుతుందనేది 'సతీ లీలావతి' సినిమాలో చూపించినట్లుగా తెలిపారు. పెళ్లి విషయంలో జెన్-జీ అమ్మాయిలకు ఎలాంటి సలహా ఇస్తారని ప్రశ్నించగా.. "మంచి వ్యక్తి అయితే కచ్చితంగా మ్యారేజ్ చేసుకోవచ్చు. కాకపోతే కొంచెం టైమ్ తీసుకుని అతడి గురించి తెలుసుకొని ముందడుగు వేయాలి. మన వైబ్‌కు మ్యాచ్ అవుతారో, లేదో చూసుకొని పెళ్లి చేసుకోవాలి. నేను పెళ్లి చేసుకోవడానికి 7 ఏళ్లు టైమ్ తీసుకున్నా" అని లావణ్య బదులిచ్చింది. భవిష్యత్తులో నటిస్తూనే ఉంటానని, ప్రస్తుతం బాబుతో కుదరడం లేదు కాబట్టి సినిమాలు కొంచెం ఆలస్యమవుతున్నాయని చెప్పింది. పెళ్లికి ముందు జీవితం బాగుంటుందని, పెళ్లి తర్వాత ఊహించినట్లు ఉండదని చాలామంది అంటుంటారు. దీనిపై మీ అభిప్రాయం ఏంటి అని లావణ్యని అడగ్గా.. తనకు వివాహమై రెండేళ్లే అయిందని, ఇలాంటివాటికి పెద్దపెద్ద జవాబులు ఇవ్వలేనని చెప్పింది. భార్యాభర్తలు ఆనందంగా ఉండాలంటే సహనం ముఖ్యమని, వరుణ్ తేజ్ తన జీవితంలోకి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మంచి కథ కుదిరితే వరుణ్ తో కలిసి సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, అప్పుడు సెట్‌లో తన కుమారుడు కూడా ఉంటాడని నవ్వుతూ చెప్పింది. క్లైమాక్స్ సూపర్.. యుఫోరియాకి మహేష్ బాబు ప్రశంసలు ఇటీవల రామ్ చరణ్ - ఉపాసన దంపతులకు కవలలు జన్మించిన సమయంలో, ఓ నెటిజన్ పోస్టుకు లావణ్య త్రిపాఠి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీని గురించి ఆమెను ప్రశ్నించగా.. "అలాంటి ఫ్యామిలీలో భాగమవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కవలలు పుట్టారని మేమంతా హ్యాపీగా ఉన్న సమయంలో, ఒక వ్యక్తి పెట్టిన పోస్ట్ ఇబ్బందిగా అనిపించింది. అందుకే అలా రిప్లై ఇచ్చా. నా ఫ్యామిలీ గురించి ఏదైనా తప్పుగా మాట్లాడితే నేను ఊరుకోను" అని లావణ్య సమాధానమిచ్చింది.

# మిమ్మల్ని హగ్ చేసుకుందామనే వచ్చా..



'హే భగవాన్' చిత్ర ట్రైలర్ లాంచ్ వేడుకలో నటుడు నరేష్ తనదైన శైలిలో సరదా వ్యాఖ్యలు చేశారు. హగ్ డే కావడంతో స్టేజ్ మీద ఉన్న పురుషులందరినీ హగ్ చేసుకున్న ఆయన.. హీరోయిన్ శివానీ నగరం, యాంకర్ స్రవంతి దగ్గరకు వచ్చేసరికి ఆగిపోయారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల వల్ల హీరోయిన్లు స్టేజీల మీద కేవలం చీరల్లోనే కనిపిస్తున్నారని, భారతీయ సంస్కృతి ప్రకారం మగవాళ్లు ఆడవాళ్లను హగ్ చేసుకోకూడదని అన్నారు. సీనియర్ నటుడు నరేష్ ప్రస్తుతం బిజీ క్యారక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తున్నారు. అప్పట్లో హీరోనా అలరించిన ఆయన.. ఇప్పుడు తన వయసుకు తగ్గ పాత్రలతో ఆకట్టుకుంటున్నారు. దర్శక రచయితలు నరేష్ కోసమే ప్రత్యేక పాత్రలు రాసుకుంటున్నారంటే ఆయన క్రేజ్ ఎలా ఉందో అర్థమవుతుంది. సంక్రాంతికి వచ్చిన 'నారీ నారీ నడుమ మురారి' సినిమా సక్సెస్ లో భాగమైన నరేష్.. ఇప్పుడు ' హే భగవాన్ ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గురువారం నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'హే భగవాన్' సినిమాలో సుహాస్, శివానీ నగరం జంటగా నటించారు. ఇందులో నరేష్ తో పాటుగా యాంకర్ స్రవంతి కీలక పాత్రలు పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని ఫిబ్రవరి 20న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం హైదరాబాద్‌లో నాట్ ఏ ట్రైలర్ పేరుతో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికి హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల తర్వాత సినిమా వేడుకల్లో మహిళలందరూ చీరల్లోనే కనిపిస్తున్నారని అన్నారు. వాలంటైన్ వీక్‌లో భాగంగా ఇవాళ హ్యాపీ హగ్ డేని సెలబ్రేట్ చేసుకుంటున్నారంటూ స్టేజ్ మీద పురుషులందరికీ హగ్ ఇచ్చిన నరేష్.. శివానీ నగరం, స్రవంతి దగ్గరకు వచ్చి ఆగిపోయారు. "మిమ్మల్ని కూడా హగ్ చేద్దామనే వచ్చాను. కానీ, మీరిద్దరూ లక్షణంగా చీరలు కట్టుకొని వచ్చారు. కొన్ని సంఘటనల తర్వాత చాలామంది స్టేజుల మీద చీరలు కట్టుకునే కనిపిస్తున్నారు. భారతీయ సంస్కృతి ప్రకారం మగవాళ్లు ఆడవాళ్లని హగ్ చేసుకోకూడదు కాబట్టి, మీరిద్దరే హగ్ చేసుకోండి" అని నరేష్ అన్నారు. యాంకర్ గీతా భగత్ డ్రెస్సుని కూడా భారతీయ సంప్రదాయకంగానే పరిగణిస్తున్నానన్నారు. హగ్ డే రోజు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ పెట్టారని, అదే కిస్ డే రోజు పెట్టుంటే బాగుండేదని చమత్కరించారు. 'హే భగవాన్' ఒక హోల్సమ్ ఎంటర్‌టైనర్ అని, కొత్తదనం కోరుకునే రివ్యూవర్స్‌కు కచ్చితంగా నచ్చుతుందని నరేష్ అన్నారు.

# విదేశీ భాషల్లో తెలుగు సినిమాలు..




టాలీవుడ్‌లో ప్రస్తుతం పాన్ ఇండియా ట్రెండ్ నుంచి పాన్ వరల్డ్ దిశగా అడుగులు పడుతున్నాయి. ఇప్పుడు మన తెలుగు చిత్రాలు అంతర్జాతీయ మార్కెట్‌పై కన్నేశాయి. విదేశీ భాషల్లోకి కూడా డబ్ అవుతున్నాయి. తాజాగా నిఖిల్ సిద్ధార్థ నటిస్తున్న 'స్వయంభు' సినిమాని తెలుగు, హిందీతో పాటు చైనీస్, అరబిక్ భాషల్లోనూ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయా దేశాల డిస్ట్రిబ్యూటర్లకు సినిమా చూపించి, భారీ ఆఫర్లు ఖరారైన తర్వాతే పోస్టర్లపై ఆ భాషల పేర్లు ముద్రించినట్లు నిఖిల్ క్లారిటీ ఇచ్చారు. ఈరోజుల్లో 'పాన్ ఇండియా' అనేది చాలా కామన్ అయిపోయింది. ఏ సినిమా తీసినా దానికి పాన్ ఇండియా ట్యాగ్ తగిలించేస్తున్నారు. తెలుగుతో పాటుగా ఇతర భాషల్లోనూ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. అన్ని భాషల్లో ప్రాపర్ గా విడుదల చేస్తున్నారా లేదా? రిలీజ్ చేసిన వాటికి అక్కడ వసూళ్లు వస్తున్నాయా లేదా? అనేది పక్కన పెడితే.. పోస్టర్లలో టైటిల్స్ కింద వరుసగా భాషల పేర్లు మాత్రం ప్రింట్ చేస్తున్నారు. అయితే ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా ట్రెండ్ దాటి.. పాన్ వరల్డ్, గ్లోబల్ రిలీజ్ ట్రెండ్ మొదలైంది. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' చిత్రాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ వంటి భారతీయ భాషలతో పాటుగా చైనీస్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లోనూ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. గతేడాది వచ్చిన తేజ సజ్జా 'మిరాయ్' మూవీని బెంగాలీ, చైనీస్ భాషల్లో రిలీజ్ చేస్తున్నట్లు పోస్టర్లలో వేశారు. విశ్వక్ సేన్ స్వీయ దర్శకత్వంలో లాస్ట్ ఇయర్ 'కల్ట్' అనే సినిమాని అనౌన్స్ చేశారు. దీన్ని తెలుగు, హిందీ, ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ భాషల్లో విడుదల చేయనున్నట్లు టైటిల్ పోస్టర్ వదిలారు. ఇప్పుడు లేటెస్టుగా 'స్వయంభు' సినిమాని విదేశీ భాషల్లో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ మూవీ 'స్వయంభు'. ఇందులో సంయుక మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ మూవీ టీజర్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్లలో భారతీయ భాషలతో పాటు చైనీస్, అరబిక్ భాషల పేర్లు కూడా ముద్రించారు. ప్రచారం కోసం అందరిలాగే పోస్టర్లపై విదేశీ భాషల పేర్లు వేశారని అందరూ అనుకున్నారు. దీనిపై హీరో నిఖిల్ క్లారిటీ ఇచ్చారు.

# బేబీ బంప్ ఫోటోలు షేర్ చేసిన పూర్ణ..



టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన నటి, 'అవును' సినిమాతో ప్రేక్షకులను భయపెట్టి మంత్రముగ్ధులను చేసిన పూర్ణ (షమ్నా ఖాసీం) ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత మధురమైన ఘట్టాన్ని అభిమానులతో పంచుకుంటున్నారు. గత కొంతకాలంగా వెండితెరకు కాస్త దూరంగా ఉంటూ బుల్లితెరపై డాన్స్ రియాలిటీ షోలలో జడ్జిగా సందడి చేస్తున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ, త్వరలోనే రెండోసారి తల్లి కాబోతున్నాననే తీపి కబురును అధికారికంగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇప్పటికే ఈమెకు ఒక కుమారుడు (ఒమర్) ఉన్న సంగతి తెలిసిందే కాగా, ఇప్పుడు మళ్లీ గర్భం దాల్చడం ఆమె కుటుంబంలో సరికొత్త వెలుగులను నింపింది. ఈ విశేషమైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె ఒక ప్రత్యేకమైన ఫోటో షూట్‌ను నిర్వహించగా, ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. తన భర్త షానిద్ ఆసిఫ్ అలీ మరియు తన ముద్దుల కుమారుడితో కలిసి దిగిన ఈ అందమైన చిత్రాలలో పూర్ణ తన బేబీ బంప్‌ను చూపిస్తూ ఎంతో ప్రకాశవంతంగా కనిపిస్తున్నారు. మాతృత్వం అనేది ఒక స్త్రీ జీవితంలో అత్యున్నతమైన మరియు అద్భుతమైన అనుభూతి అని, ఆ అనుభవాన్ని రెండోసారి చవిచూడబోతుండటం తనకెంతో గర్వంగా మరియు సంతోషంగా ఉందని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వైట్ అండ్ గోల్డ్ థీమ్‌తో కూడిన డ్రెస్సులలో మెరిసిపోతున్న ఈ ఫ్యామిలీ ఫోటోలు చూస్తుంటే, వారి మధ్య ఉన్న అనుబంధం మరియు కొత్త అతిథి కోసం వారు ఎంత ఆతృతగా ఎదురుచూస్తున్నారో స్పష్టమవుతోంది. పూర్ణ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసిన వెంటనే నెటిజన్లు, సినీ సెలబ్రిటీలు మరియు ఆమె అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. "కంగ్రాట్యులేషన్స్ పూర్ణ గారు, మీరు మళ్ళీ మాతృమూర్తి కాబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అంటూ కామెంట్లతో సోషల్ మీడియా గోడలను నింపేస్తున్నారు. పెళ్లి తర్వాత సినిమాల్లో తన వేగాన్ని తగ్గించినప్పటికీ, సోషల్ మీడియా ద్వారా ఎప్పుడూ టచ్‌లో ఉంటూ తన వ్యక్తిగత విశేషాలను పంచుకునే పూర్ణ, ఇప్పుడు ఈ గుడ్ న్యూస్ చెప్పడం ఆమె ఫాలోవర్స్‌కు పెద్ద సర్ప్రైజ్ అని చెప్పాలి. దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త షానిద్ ఆసిఫ్ అలీని వివాహం చేసుకున్న తర్వాత ఆమె తన మకాంను అక్కడికే మార్చినప్పటికీ, తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో మాత్రం ఆమెకు ప్రత్యేక స్థానం అలాగే ఉంది. ఈ రెండో గర్భం తాలూకు సంతోషం ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తోందని, ఆ తల్లిబిడ్డలు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ వేలాదిమంది ఆశీర్వచనాలను అందిస్తున్నారు. ఈ క్రమంలోనే పూర్ణ చేసిన ఈ లేటెస్ట్ ఫోటో షూట్ కేవలం ఒక వార్తగానే కాకుండా, మాతృత్వాన్ని సెలబ్రేట్ చేసుకునే ఒక వేడుకలా నెట్టింట వైరల్ అవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganana colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com